# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**మిర్యాలగూడ :** మిర్యాలగూడ మండలంలోని చిలాపురం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ (48) విద్యుత్ ఘాతానికి గురై దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో చోటు చేసుకుంది. లక్ష్మీనారాయణ అదే గ్రామానికి చెందిన గ్రామస్తులతో కలిసి ఆదివారం ఉదయం గ్రామ శివారులోని చెరువుకు చేపల వేటకు వెళ్లి, మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చాడు. అనంతరం మళ్లీ మధ్యాహ్నం 1.45 గంటల సమయంలో చేపలు తెచ్చుకోవడానికి చెరువు వద్దకు వెళు న్న సమయంలో, గ్రామ శివారులోని జానపాటి సైదులు వ్యవసాయ భూమిలో ఉన్న విద్యుత్ మోటార్ స్టాటర్‌కు అనుసంధానించిన తెరవైరు తగిలి అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుని కుమారుడు బొడ్డుపల్లి మధు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు.




తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


స్టేట్ రౌండప్
STATE ROUNDUP

సోమవారం 21 -04-2025 | పేజీ :-20


# మద్యం మత్తులో అఘాయిత్యాలు!

## మహిళలపై పెరుగుతున్న లైంగిక వేధింపులు

- చిన్నారులను చిదిమేస్తున్నారు..
- ఎన్ని చట్టాలున్నా మారని తీరు
- బయటకు వెళ్లేందుకు మహిళల ఆందోళన
- సంగారెడ్డి జిల్లాలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు





ఏమైంది మన కర్మభూమికి..? ఎటు పోతోంది మహనీయుల నడిచిన నేల..? అంతరిక్షానికే కాదు.. వేరే గ్రహంలో నివాసం ఉండడానికి సమాయత్తమువుతున్న వేళ ఇంకా మహిళలపై ఈ నేర గణాంకాలకు కారణం ఏంటి..?! ఎక్కడ జరుగుతోంది తప్పు..? ఒక్కసారి ఆలోచించండి.. సంగారెడ్డి జిల్లాలో వరుసగా చోటుచేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలకు మద్యపానం ప్రధాన కారణమవుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు ఫుల్లుగా మందు తాగి ఆ మైకంలో ఉచ్చనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. జిల్లాలో డే అండ్ నైట్ ఎక్కడబడితే అక్కడ మద్యం విచ్చలవిడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో చాలా వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.. అత్యాచారాల నివారణకు ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా, కేసులు నమోదు చేసినా కామాంధుల్లో మార్పు రావడం లేదు. రాత్రి వేళలో మద్యం అమ్మకాలను పూర్తిగా కట్టడి చేయాలని మహిళల నుంచి డిమాండ్ వినిపిస్తోంది..

# అంగరంగ వైభవంగా మల్లన్న స్వామి కళ్యాణం



**షాబాద్ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి) :** మల్లన్న స్వామి కళ్యాణం,బోనాల పండుగ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తనయుడు మురళి కృష్ణ యాదవ్ ప్రజలందరు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మల్లన్న స్వామిని వేడుకున్న మురళి కృష్ణ యాదవ్, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ కొందుర్గు మండల కేంద్రంలో మల్లన్న స్వామి కళ్యాణం సందర్భంగా గ్రామంలోని గాడిబావి హనుమాండ్ల నుండి ప్రారంభం అయిన బోనాల ఊరేగింపు తదుపరి మల్లన్న కళ్యాణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొని, మల్లన్న స్వామి దయ కొందుర్గు ప్రజల మీద ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మల్లన్న స్వామిని ప్రార్థించిన మురళి యాదవ్ మరియు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,తాండ్ర ప్రేమ్ కుమార్, దయ్యాల, శేఖర్, మాజీవార్డు సభ్యులు శ్రీశైలం, చెన్నయ్య,రమేష్, జగన్,సాయి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# కల్లుగీత కార్మికున్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి

## కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి వెంకటయ్య



**యాచారం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** తాటి చెట్టు పైనుండి జారిపడి కింద పడిన కల్లుగీత కార్మికున్ని అన్ని విధాల ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు పిరాటి వెంకటయ్య డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి సత్తయ్య గౌడ్ ఈ నెల 19న తాటి చెట్టు పైనుండి కింద పడిన సత్తయ్య . ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వెంకటయ్య ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని కుటుంబీకుల్ని అడిగి తెలుసుకున్నారు. సత్తయ్య రెండు కాళ్లకు ఫ్రాక్చర్ అయ్యిందని పేర్కొన్నారు. అనంతరం వైద్యుల్ని కలిసి సత్తయ్యకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే సత్తయ్యను ఆదుకోవాలని కేవలం వృత్తిమీద ఆధారపడి కుటుంబం జీవనం కొనసాగిస్తుందని కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.



## ఘనంగా రమేష్ గుప్తా జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన వెంకటేశం గుప్తా**

**చేవెళ్ల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల ఆర్యవైశ్య సంఘం యూత్ నాయకులు రమేష్ గుప్తా పుట్టినరోజు వేడుకలను ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు మల్లిపెద్ది వెంకటేశం గుప్తా రమేష్ గుప్తా తో కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ.. రమేష్ గుప్తా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేన గుప్తా, గడ్డం నందు, మందమోళ్ళ కిట్టు గుప్తా, ఉడత రఘు,విజయ్, ప్రశాంత్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోనే అన్ని రంగాలు అభివృద్ధి సాధిస్తాయి : ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

ఒక దేశంగానే ఒక ప్రాంతం గానీ అభివృద్ధి చెందింది అనడానికి గుర్తు ప్రభుత్వ పాఠశాల అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు.మునుగోడు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మొదటి వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు..విద్యార్థుల నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి..పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకరి భిక్షం గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,మండల విద్యాధికారి తళ్ళమల్ల మల్లేశం, ఎస్సై ఇరుగు రవి కుమార్,మాజి సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు,మాజి కోఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. అభివృద్ధి చెందిన దేశాలలో పాఠశాల విద్య మొత్తం ప్రభుత్వ పాఠశాలలోనే అని, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందనీ గుర్తుకు తెచ్చారు . భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య పెంచడానికి కృషి చేయాలన్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో చదువుతోపాటు నైపుణ్యాలు,వ్యక్తిత్వ వికాసాని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉపాధ్యాయుల మీద ఉందన్నారు.. రాబోయే ఐదేళ్లలో మన విద్యారంగం అభివృద్ధి చెందుతుందని, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు..వచ్చే ప్రతి యొక్క నిధులను ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు.డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడం గర్వకారణం అని, సిఎస్ఆర్ 5 కోట్ల నిధులతో ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నూతన భవనం నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయం అందిస్తామని మాటిచ్చారు.. మునుగోడు మాజీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు పాఠశాలలోని విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసం ఒక లక్ష ఇరవై వేల రూపాయలతో ప్రొజెక్టర్, కంప్యూటర్లు,జిరాక్స్ మిషన్ పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కమిటీ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు జాన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి అద్దంకి సునీల్,జాన్ పాషా,ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ బొడ్డు నాగరాజు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైన మాల్ గ్రామపంచాయతీ




**ఎంపీడీవో నరేందర్ రెడ్డి**


**ఆత్మ నిర్బర్ విభాగంలో గ్రామపంచాయతీకి ఫస్ట్ ర్యాంక్**

**గ్రామపంచాయతీకి కోటి రూపాయల నగదు పారితోషికం**

**కొనసాగుతున్న పనుల మేరకు ఉత్తమ అవార్డుకు ఎంపిక**

**యాచారం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** మాల్ గ్రామపంచాయతీకి జాతీయస్థాయి ఉత్తమ పంచాయతీ అవార్డు వరించింది. ఆత్మ నిర్బర్ భారత్ పంచాయతీ స్పెషల్ అవార్డు విభాగంలో స్పెషల్ కేటగిరి కింద మాల్ గ్రామపంచాయతీ జాతీయ స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైనట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి ఉత్తమ గ్రామపంచాయతీ ఎంపికలో భాగంగా ఈ నెల 11న మోర్డ్ బృందం పంకజ, చంద్రనిషా ఇతరుల ఆధ్వర్యంలో మాల్ గ్రామపంచాయతీని సందర్శించి క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న పనుల పరిశీలనతో పాటు రికార్డులను పరిశీలించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. పంచాయతీలో నిత్యం పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత, ఎక్కడా పారిశుద్ధ్య లోపం లేకుండా సజావైన పారిశుధ్య నిర్వహణ, చెత్త వ్యర్థాలను సేకరించి తద్వారా వాటిని డంపింగ్ చేయడం, నర్సరీలో లక్ష్యం అధిగమించేలా మొక్కల పెంపకం విరివిగా చేపట్టడంతోపాటు ఇతర అన్ని పనుల్ని సమగ్రంగా పరిశీలించారని పేర్కొన్నారు. దేశంలోని గ్రామపంచాయతీల్లో కొనసాగుతున్న పనులకు అనుగుణంగా ప్రతి ఏటా గ్రామ పంచాయతీల అభివృద్ధి పనుల మేరకు ఈ అవార్డులకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. జాతీయస్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైన మాల్ గ్రామ పంచాయతీకి కోటి రూపాయల నగదు పారితోషికం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కాగా గ్రామపంచాయతీకి ఆత్మ నిర్బర్ విభాగంలో మొదటి ర్యాంకు లభించినట్లు పేర్కొన్నారు. జాతీయస్థాయి ఉత్తమ అవార్డు వరించేలా కృషి చేసిన అధికారులను, పంచాయతీ సెక్రటరీ రాజు, పారిశుధ్య సిబ్బందిని ఎంపీడీవో ప్రశంసించారు. అన్ని గ్రామ పంచాయతీలు ఇదే తరహాలో కృషి చేయాలని సూచించారు. పంచాయతీకి అవార్డు వరించడం పట్ల ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఏ కష్టం వచ్చినా.. అండగా బీఆర్ఎస్



**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 20: తెలంగాణ ప్రజలకు రక్షణ కవచమే గులాబీ జెండా అని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల సమమంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అడుగడుగునా ప్రజలను మోసం చేస్తూ కాలం వెల్లదీస్తున్నదని మండిపడ్డారు. 'కాంగ్రెస్‌కు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి పైసలు లేవంట.. కానీ మూసీకి మాత్రం లక్ష కోట్లు ఖర్చు చేస్తారంటా.. వీరి అబద్ధపు మాటలు వింటుంటే ప్రజలకే చిరాకు వస్తున్నది' అని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం కేటీఆర్ సమక్షంలో అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వనం శ్రీరామ్‌రెడ్డి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డిలతో కలిసి పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

420 హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇండ్లు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లల ఉంటే ముట్టుకోరని, హైడ్రా పేరుతో పేదల ఇండ్లు మాత్రం కూల్చుతున్నారన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మతం పేరుతో ఓట్లు అడగడమే బీజేపీ పనిగా మారిందన్నారు. ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పారెడ్డి ముఖేశ్, పుప్పాల లక్ష్మణ్, అత్తాపూర్‌మాజీ కార్పొరేటర్ విజయ జంగయ్య, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# సంజీవనరావుపేట శివారులో చిరుత సంచారం

**లేగ దూడను తినేసిన ఘటనతో గ్రామస్తుల్లో భయాందోళన**

**నారాయణఖేడ్, ఏప్రిల్ 20:** మండలంలోని సంజీవనరావుపేట గ్రామ శివారులో చిరుతపులి సంచారం కలకలం రేపుతోంది. ఆదివారం తెల్లవారుజామున గ్రామ శివారులో ఉన్న పొలాల్లో ఒక లేగ దూడను చిరుతపులి హరించిందని గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, చిరుత పాదముద్రలను గుర్తించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ, "ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పశువులను రాత్రి సమయంలో ఒంటరిగా పొలాల్లో వదిలి ఉంచవద్దు. అనుమానాస్పద చలనలుంటే వెంటనే అటవీశాఖకు సమాచారం ఇవ్వండి," అని సూచించారు. చిరుత సంచారం వల్ల గ్రామస్తుల్లో భయాందోళన నెలకొంది. పిల్లలూ, పెద్దలూ సాయంకాలమే ఇంటి లోపలికి వెళ్లిపోవడం ప్రారంభించారు. అధికారులు చిరుత పులి వేటలో నిఘా కొనసాగిస్తున్నారు.

# పంట పొలంలో విద్యుత్ వైర్లు తగిలి రైతు మృతి...

**. పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి :** తన సొంత పొలంలో వరి పంటకు నీరు పెడుతుండగా విద్యుత్ వైరు తగిలి షాక్ తగలడంతో నాగధర్ బేతయ్య అనే రైతు మృతి చెందిన సంఘటన పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ లో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.. పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ తెలిపిన వివరాలు ప్రకారం లక్ష్మాపూర్ కు చెందిన నాగధర్ బీతయ్య తాను పండిస్తున్న వరి పంట చుట్టూ అడవి పందుల రక్షణ కోసం విద్యుత్ వైర్లను ఏర్పాటు చేసుకున్నాడు.. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున తన పంట పొలంలో వరి పంటకు నీరు పెట్టేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు షాక్ తగలడంతో రైతు అక్కడికక్కడే మృతి చెందాడు.. మృతుడికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉండగా అందరి వివాహాలు జరిపించాడు.. మృతుడి భార్య దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేట ఎస్ఐ తెలిపారు.. పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు పోలీసులు తెలిపారు....



# రైతుల పంట చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం**

**పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దు.**

**ఎంపీ సురేష్ షేట్కర్, ఎంఎల్ఏ సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్, ఏప్రిల్ 20:** రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. కంగ్టి మండల తడ్కల్ గ్రామంలోని రైతు వేదికలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మార్కుఫెడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం కాలంలో నెలల తరబడి రైతుల బకాయిలు పెండింగ్‌లో ఉండేవని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం జొన్నలను రూ.3371 మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులకు పంట అమ్మకూడదని ఎంపీ, ఎంఎల్ఏలు హితవు పలికారు. రైతులను రాజులుగా మార్చడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తడ్కల్ గ్రామ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# భక్తుల పుణ్యక్షేత్రాన్ని మసకబార్చుతున్న బెల్ట్ షాపుల బీభత్సం

**ఒక్క క్వార్టర్ కు 60 నుంచి 70 రూపాయలు అదనంగా వసూల్**

**నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకునే భక్తులకు మద్యం దెబ్బ**

**మామూలు మత్తులో అధికారులు**

**పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు**

**ప్రభుత్వం పట్టించుకోవాలని ప్రజల నుంచి విజ్ఞప్తి.**







**నారాయణఖేడ్:** మనూర్ మండలంలోని బోరంచ గ్రామంలో వెలసిన మహా ప్రసిద్ధిగాంచిన నల్ల పోచమ్మ దేవాలయం వేలాది మంది భక్తులను రోజూ ఆకర్షిస్తూ పవిత్రతకు నిదర్శనంగా నిలుస్తోంది. దేశం నలుమూలల నుంచి భక్తులు మొక్కులు చెల్లించేందుకు ఇక్కడికి తరలివస్తుంటారు. అయితే, ఇటీవలి కాలంలో ఈ భక్తి పుణ్యక్షేత్రం చుట్టూ బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగి భక్తులకు తీవ్ర అసహనాన్ని కలిగిస్తున్నాయి.

**భక్తుల మడ్డిలో మద్యం దందా**

దేవాలయానికి వచ్చే భక్తులను లక్ష్యంగా చేసుకుని, మద్యం విక్రయదారులు బెల్ట్ షాపుల పేరుతో రాక్షస తంత్రాలు సాగిస్తున్నారు. లైసెన్స్ లేని అక్రమ దుకాణాల్లో మద్యం అధిక ధరలకు విక్రయించబడుతోంది. ఒక క్వార్టర్‌కు సాధారణ ధర కంటే రూ.60 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఇది కేవలం భక్తులకు ఇబ్బందే కాదు, ప్రభుత్వ ఆదాయానికి కూడా గండికొడుతోంది.

**అధికారుల నిర్లక్ష్యం**

బెల్ట్ షాపుల యజమానులు తమకు రాజకీయ అండదండలున్నాయని బహిరంగంగానే ప్రకటిస్తూ అధికారులను అసలు లెక్కచేయకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు, పోలీసు శాఖలు ఈ దందాపై ఎటువంటి



చర్యలు తీసుకోవడం లేదు. దీన్ని చూసిన ప్రజల్లో ఆగ్రహావేశం పెరుగుతోంది.

**భక్తి క్షేత్రంలో మద్యం విక్రయాలు -అవమానకరం!**

పవిత్రతకు ప్రతీకగా నిలిచిన పోచమ్మ గుడి పరిసరాల్లో మద్యం అమ్మకం జరగడం అత్యంత అవమానకరమని భక్తులు, గ్రామస్థులు గళమెత్తుతున్నారు. ఆలయం చుట్టూ అసభ్యకరంగా మద్యం అమ్మకం జరగడం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి.

**ప్రభుత్వం తక్షణమే స్పందించాలి - ప్రజల హెచ్చరిక!**

ఈ అక్రమ దందా కొనసాగితే తాము మౌనంగా ఉండబోమని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని, ఇందుకు సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరిస్తున్నారు.

**పవిత్రతను కాపాడుకోవాలంటే...**

పోచమ్మ తల్లిని నమ్మి ఆశ్రయించే భక్తులకు స్వచ్ఛమైన, పవిత్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకొని, దేవాలయ పరిసరాల పునీతతను పునరుద్ధరించాలి.




## ప్రధాన న్యాయమూర్తి సేవలు అభినందనీయం

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఘనంగా ఆత్మీయ సభ**

**మెదక్ (ప్రజాజ్యోతి), 20 ఏప్రిల్ :** మెదక్ మాయ గార్డెన్ లో న్యాయశాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి లక్ష్మీ శారద ఆత్మీయ సన్మాన సభ నిర్వహణ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మెదక్ (శ్రీమతి పి లక్ష్మి శారద బదిలీపై వెళ్తున్న సందర్భంగా మెదక్ జిల్లా న్యాయశాఖ ఉద్యోగులు మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తికి మాయా గార్డెన్స్, మెదక్ నందు ఆత్మీయ సన్మాన సభనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి. లక్ష్మీ శారద సభను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం న్యాయశాఖ ఉద్యోగులు, శ్రీమతి లక్ష్మీశారద మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా అందించిన సేవలు మరియు చేసిన కృషిని అభినందించారు. మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఈ వీడ్కోలు సభలో పాల్గొని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మెదక్ పి. లక్ష్మీ శారద సేవలను కొనియాడారు. అనంతరం మెదక్ జిల్లా న్యాయాశాఖ ఉద్యోగులు మరియు మెదక్ జిల్లా ప్రధానన్యాయమూర్తి, మెదక్ శ్రీమతి పి. లక్ష్మీశారదని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జిడ్డి, మెదక్ శ్రీమతి సిరి సౌజన్యబీ స్పెషల్ మొబైల్ మెజిస్ట్రేట్, మెదక్ శ్రీ నాయి ప్రభాకర్ బీ మెదక్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీరాములు ,తదితరులు ఉన్నారు.

## దళారులను నమ్మి మోసపోకండి

**-ప్రభుత్వ జొన్న కొనుగోలు కేంద్రంలోని విక్రయించండి**

**కంగ్టి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని తడ్కల్ రైతు వేదిక మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో వ్యవసాయ సహకార సంఘం ద్వారా జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు జొన్నలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని అమ్మాలని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండే కాంగ్రెస్ ప్రభుత్వమే ముందుంటుందని పేర్కొన్నారు. రైతులకు అవసరపడే వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా రైతులకు అందిస్తున్నామని అన్నారు. జొన్నలకు 3371 రూపాయల మద్దతుతో కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో రైతులకు అన్యాయం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆవిర్భావంతో రైతుల వద్ద నుండి ప్రతి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేసి, వారం రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయని అన్నారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# భూ వివాద రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

**కొల్చారం (ప్రజాజ్యోతి), 20 ఏప్రిల్ :** ధరణి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం కుల్చారం మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఆర్డీవో మహిపాల్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూభారతి చట్టంపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి భూభారతి చట్టం సందేశం రైతులకు వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు.నూతన భూ చట్టంతో భూ సమస్యలు పరిష్కారం కాబోతున్నాయని రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. రైతులు, భూ యజమానులు భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చన్నారు. మెదక్ జిల్లా కుల్చారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు



తీసుకోవాలని ఈ అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు, భూయజమానులు అడిగిన ప్రశ్నలకు భూభారతి చట్టం ద్వారా వాటికి ఉన్న పరిష్కారాలను తెలియజేస్తూ ఆర్డీవో మహిపాల్ రెడ్డి సమాధానాలిచ్చారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో చదివి వినిపించారు. చట్టంలోని వివరాలను తెలియజేసే కరపత్రాలను రైతులు, భూ యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గఫర్ మియా, ఎంపీడీఓ రఫిక్ ఉన్నిసా,డీఈఓ రాధా కిషన్, వ్యవసాయ శాఖ అధికారి పుణ్యావతి,ఏ ఓ శ్వేత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్,ఉప తహసీల్దార్ నాగవర్ధన్, తెలంగాణ రైతు రక్షణ సమితి ముఖ్య సలహాదారు చంద్రశేఖర్, నాయకులు దేవన్న గారి శేఖర్, ప్రభాకర్, మహేశ్వర్ రెడ్డి, అక్రమ్, మధు సుదన్ రెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పై కేసు నమోదు చేయాలి

**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎమ్మెల్యే రోహిత్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**సిద్ధాంతపరంగా విమర్శలు చేసుకోవాలి కానీ ఇది సమంజసం కాదు..ఎదుటివారి మనోభావాలు దెబ్బతీసే విధంగా మైనంపల్లి రోహిత్ రావు వ్యాఖ్యలు**

**మెదక్ ప్రజల గౌరవాన్ని పెంచే విధంగా ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఉండాలి... కానీ అతని వ్యాఖ్యలు దిగజార్చి విధంగా ఉన్నాయి..**

**మెదక్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి...**

**మెదక్ (ప్రజాజ్యోతి) :** ఈ నెల 17న మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అతని కేసు నమోదు చేయాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ , ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిని కలిసి పిర్యాదు చేశారు..అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. మెదక్ ప్రజల గౌరవాన్ని పెంచే విధంగా ఎమ్మెల్యే ప్రవర్తన ఉండాలి కాని దిగజార్చే విధంగా ఉండొద్దన్నారు.14 సంవత్సరాల పోరాటం చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కేసీఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాల్సిన ఎమ్మెల్యే ఎదుటివారి మనోభావాలు దెబ్బతీసే విధంగా కుట్రపూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాలు చేసే ఎమ్మెల్యేనే అలాంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. సమాజానికి ఏమి మెసేజ్ పంపుతున్నారని ధ్వజమెత్తారు.పద్ధతి మార్చుకొని మెదక్ ను అభివృద్ధి చేయాలని కోరారు.మెదక్ నియోజకవర్గన్నీ అభివృద్ధి చేస్తామని ఎన్నో హామీలు ఇచ్చారనీ వాటిని నెరవేర్చి మెదక్ ను అభివృద్ధి పథంలో నడిపించాలనీ డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో



పెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సందర్భంగా రకరకాల హామీలు ఇచ్చి కుట్రపూరితంగా మాట్లాడి ఇక్కడ ప్రజలతో ఓట్లు వేయించుకొని ఇక్కడి ప్రజలను మోసం చేశారన్నారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రామయంపేటలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఫిర్యాదు చేస్తే ఇది మా పరిధిలోకి రాదంటూ ఆ ఫిర్యాదును రిజెక్ట్ చేయడం జరిగింది అన్నారు...అలాంటప్పుడు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త రవీందర్ రెడ్డి నీ పోలీసు స్టేషన్ తీసుకువచ్చి కొట్టి అతని ఫోన్ సీజ్ చేశారు ఇది ఎక్కడి న్యాయం అన్నారు.పోలీసులు ఈ కొట్టుడు సంస్కృతి ఏందన్నారు. తప్పు చేస్తే కేసు నమోదు చేయాలన్నారు. కానీ పోలీసుల పనితీరు ప్రభుత్వానికి ఒక న్యాయం ప్రతిపక్షాలకు ఒక న్యాయంల ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో చట్టం అందరికీ సమానమనే అన్నారు..కానీ పోలీసుల తీరు ప్రజాస్వామయుతంగా లేదన్నారు పోలీసు చర్యల ద్వారా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను భయపడితే ఉపేక్షించేది లేదు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టి కేసులు పెడితే మొదటగ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే మీద కేసు నమోదైన తర్వాత మా కార్యకర్తలను ముట్టుకోవాలన్నారు. మొదట మాట్లాడింది ఎమ్మెల్యే అని గుర్తు చేశారు. అతనిపైన చర్యలు తీసుకున్న తర్వాతనే కార్యకర్తలకు పైన చర్యలు తీసుకోవాలన్నారు. బిఆర్ఎస్ పార్టీకి జోలికి వస్తే ఊరుకునేది లేదు అన్నారు. ఒక్కసారి కేసీఆర్ పిలిపిస్తే వేలాదిగా కార్యకర్తలు తరలివస్తారన్నారు.. మూడున్నర సంవత్సరాల పదవి కాలం ఉందని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి వాళ్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి ఒక న్యాయం ప్రతిపక్షాలకు ఒక న్యాయమని డిమాండ్ చేశారు.



## శివ్వంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**౹శివ్వంపేట పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 20:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం నాడు ప్రభుత్వ ఆదేశాలను సారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది.మండల పరిధిలోని ఉసిరిక పల్లి చెన్నాపూర్ పెద్ద గొట్టిముక్కుల గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శివ్వంపేట పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ నాయని వేణుగోపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రైతులకు పూర్తి న్యాయం జరిగే విధంగా సరైన గిట్టుబాటు ధర కల్పించి అందజేస్తామన్నారు,దళారుల ను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని వెంకట్రామిరెడ్డి గుర్తు చేశారు.ప్రతి సంవత్సరం కూడా రైతులకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలోగిట్టుబాటు ధర కల్పిస్తుందని ఆయన వివరించారు.

## గూడూరు గ్రామపంచాయతీకి ట్రాక్టర్ నూతన ట్రాలీ అందజేసిన హైకోర్టు న్యాయవాది

**౹ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్**

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 20:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో చెత్తను తొలగించడానికి గాను గతంలో ప్రభుత్వం ట్రాక్టర్ ఇంజన్ మాత్రమే మంజూరు చేయడం జరిగింది.గూడూరు గ్రామంలో చెత్త తొలగించడానికి ఇబ్బందిగా ఉందని ట్రాక్టర్కు ట్రాలీ అవసరం ఉందని గ్రామ తాజా మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్,అదే గ్రామానికి చెందిన రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి,రమాదేవి శివకుమార్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది,సర్పంచ్ విజ్ఞప్తిపై స్పందించిన రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది రమాదేవి శివకుమార్ గౌడ్ తక్షణమే గ్రామపంచాయతీ సిబ్బందికి ట్రాక్టర్ నూతన ట్రాలీని అందజేయడం జరిగింది.దీంతో గూడూరు గ్రామస్తులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు అడిగిన వెంటనే కాదనకుండా గ్రామపంచాయతీకి నూతన ట్రాలీని బహుకరించిన న్యాయవాది రమాదేవి శివకుమార్ కు మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## పది సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యం

**పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,ర**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నవీన్ గుప్తా**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 20:** భారత రాష్ట్ర సమితి పార్టీ ముఖ్య నాయకుల కు ప్రతిరోజు చిల్లర రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందని,ఆ పద్ధతి మంచిది కాదని అభివృద్ధిపై మంచి రాజకీయాలు చేయాల్సిన అవసరం ఉందని శివ్వంపేట పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత పులిమామిడి నవీన్ గుప్తా హితవు పలికారు.ఆదివారం నాడు నవీన్ గుప్తా స్వగృహంలోని క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నేత పులిమామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని,స్వార్థ రాజకీయాల కోసం ప్రస్తుతం శివ్వంపేట పెద్ద చెరువు కట్టను మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా ఇప్పుడు మరమ్మతులు చేయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీపై గాని,పార్టీ నాయకుల పై గాని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునే పరిస్థితి లేదని నవీన్ గుప్తా హెచ్చరించారు.17 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం శివ్వంపేట మండలంలో సిసి రోడ్ల నిర్మాణానికి సుమారు నాలుగు నుంచి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు.ఈ ఘనత కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కి దక్కిందన్నారు. డబ్బులతో రాజకీయాలు చేసేవారు నిజమైన నాయకులు కాదని,ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని నవీన్ గుప్తా అన్నారు.10 సంవత్సరాలలో శివ్వంపేట లో ఎటువంటి ప్రభుత్వ భవనాలు నిర్మించలేదని అన్నారు.స్థానికంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేని సమస్యలు కావాలని సృష్టిస్తున్నారని నవీన్ గుప్తా తీవ్రంగా మండిపడ్డారు. పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత చిలుముల మదన్ రెడ్డి హయాంలో మంజూరైన ఉసిరిక పల్లి,గోమారం , నవాబుపేట,పోతుల బోగుడ,వరకు డబుల్ బీటీ రోడ్డు పనులు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు.వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి ఇదివరకే తీసుకువెళ్ళడం జరిగిందని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాయని వేణుగోపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్,బిస్కుందు అంజయ్య,బుర్ర మురళి గౌడ్,కమలయ్య గారి వెంకటేష్, బిజిలిపురం సత్తయ్య,షేక్ అలీ,బండారి నాగేష్,వంజరి గౌరీ శంకర్,పెద్దపులి సతీష్,బలవంత రెడ్డి, దావూద్, దానబోయిన కృష్ణ, బాసంపల్లి ప్రభులింగం గౌడ్,ఇసారపు రాజు గౌడ్,మెతుకు మల్లేష్, సోను,హరికృష్ణ,వర్రె మహేష్ యాదవ్,వర్రే కార్తిక్ యాదవ్, కొత్తపేట నాగేష్,తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి.





**మోమిన్ పేట్ ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి:** సయ్యద్ అలీ పూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ. మోమిన్ పేట్ మండల్ సయ్యద్ అలీపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మోమిన్ పేట్ మండల కేంద్రంలో గల సయ్యద్ అలీ పూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ అందరి వాడని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మర్పల్లిమార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి సుభాష్ గౌడ్ చిట్టెంపల్లి సుభాష్ సురేందర్ ఎజాజ్ పటేల్ వెంకట్ రెడ్డి మహంత్ స్వామి.కృష్ణ జైపాల్ ఏ రాజ్ చంద్రయ్య విజయ్ కుమార్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది

## చలో వరంగల్ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**ధారూర్ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి ) :** బీఆర్ఎస్ రజతోత్సవం తెలంగాణ విజయోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా వాడవాడలా బీఆర్ఎస్ 25 ఏండ్ల పండుగ వాతావరణం ఏప్రిల్ 27న చలో వరంగల్ వేల మంది మండలం నుండి తరలివెళదాం. బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం మని పార్టీ అధ్యక్షులు పాండు అన్నారు.మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామంలో ఆదివారం నాడు చలో వరంగల్ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమ్సేన్ చారి,మాజీ సర్పంచ్ బాలయ్య,పార్టీ సీనియర్ నాయకులు నారాయణ రావ్, వెంకట్,నరేందర్ రావ్,మల్ రెడ్డి, నర్సిములు, బాలరాజు, బక్కరెడ్డి,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్బన్ పార్క్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**పరిగి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** పరిగి మండలం జాఫర్ పల్లి గ్రామంలో 4కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన అర్బన్ పార్క్ లో పరిగి వాకర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ అర్బన్ పార్క్ ను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి రోజు ఉదయం ఆహ్లాదకరమైన వాతావరణంలో వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఇది శారీరక, మానసిక ఆరోగ్యాలను మెరుగుపరుస్తుందని రోగాలను నివారిస్తుందని అన్నారు.

# ఘనంగా చంద్రబాబు 75 వ జన్మదినోత్సవ వేడుక



**కొడంగల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినోత్సవ వేడుక కార్యక్రమాన్ని ఆదివారం కోడంగల్ పట్టణం లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తలారి శేఖర్, డీ.కే.రాములు సామల వెంకటప్రసాద్‌లు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం అభివృద్ధిపై అపార అవగాహన ఆంధ్ర రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే సమర్థత ఉన్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని వారు కొనియాడారు తెలంగాణ రాష్ట్రంలో హైటెక్ సిటీ సైబరాబాద్ నగరం ఆయన ఘనతే అని వారు గుర్తు చేశారు రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కుమ్మరి అంజిలయ్య, ఆవుల అమృత రెడ్డి,బస్వరాజ్ ,మల్లేష్, సంపల్లి వెంకటయ్య మద్దూరు రవి ,నిర్జింత సాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# లయన్ వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి(ఏప్రిల్20) :** మార్షల్ ఆర్ట్స్ రంగంలో యువతకు ప్రోత్సాహాన్ని అందించే దిశగా, లయన్ వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు పటాన్ చెరు మండలం ఇంద్రేశం మాస్టర్ మైండ్ హై స్కూల్ మైదానంలో కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంద్రేశం మాజీ సర్పంచ్ నర్సింలు హాజరయ్యారు, మొత్తం 40 మంది విద్యార్థులకు బెల్ట్ మరియు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. క్రమశిక్షణ, నైపుణ్యం మరియు మానసిక స్థైర్యాన్ని పెంపొందించే మార్షల్ ఆర్ట్స్ లో విద్యార్థుల ప్రావీణ్యాన్ని పరీక్షించేందుకు నిర్వహించిన ఈ పరీక్షలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి. కార్యక్రమాన్ని లయన్ వారియర్స్ అకాడమీ జాయింట్ సెక్రటరీ బి. నరేష్ మాస్టర్ సమర్థవంతంగా సమన్వయం చేశారు అని అన్నారు ఈ సందర్భంగా అకాడమీ ఫౌండర్, డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జామినర్ కే. నరేష్ యాదవ్ మాస్టర్ మాట్లాడుతూ, "పిల్లలలో స్వీయరక్షణతోపాటు, ఆత్మవిశ్వాసం పెంచే మార్గంగా మార్షల్ ఆర్ట్స్ ఎంతో సహాయకారిగా ఉంటుంది ఇలాంటి కార్యక్రమాలు వారికి మంచి వేదికగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు గ్రాండ్ మాస్టర్ ప్రసాద్ మాస్టర్ మాట్లాడుతూ, "నేటి యుగంలో మార్షల్ ఆర్ట్స్ నేర్పు ఒక అవసరంగా మారింది. యువతకు ఈ రంగంలో విశేష అవకాశాలున్నాయి" అని అన్నారు. కార్యక్రమంలో మాస్టర్స్ సి.హెచ్. నరేష్, ఎం. వెంకటరమణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లల ప్రతిభను అభినందించారు.

# చేవెళ్లలో ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

**చేవెళ్ల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** అగ్ని ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యత అని అగ్నిమాపక అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించామన్నారు. వివిధ ప్రాంతాలు బస్ స్టేషన్ రైల్వే స్టేషన్ నివాస ప్రాంతాలు పరిశ్రమలు సినిమా హాలు అత్యధిక రద్దీ ప్రదేశాలలో జరిగే అగ్ని ప్రమాదాలపై ప్రజలకు వివరిస్తూ వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అత్యవసర సమయాలలో అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తతో వ్యవహరించి ప్రాణ ఆస్తి నష్టాలను కాపాడడంలో ప్రజల యొక్క భాగస్వామ్యం అవసరమన్నారు. అగ్నిప్రమాదం ప్రాథమిక దశలో ఉన్నప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ కుమార్ (లీడర్ ఫైర్ మ్యాన్), సాయిలు (డ్రైవర్ కేడర్) యూసుఫ్ ఫైర్ మాన్ సురేందర్ (ఫైర్ మాన్) సిబ్బంది పాల్గొన్నారు.





## పురాతన ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి :** తిమ్మాజీపేట్ మండలం హేమ్లా నాయక్ తండా శివారులో గల పురాతన చోళుల కాలం నాటి ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని ఆదివారం తండా వాసులు,మండల నాయకులతో కలిసి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా తొందరలోనే ఆలయానికి నిధులు మంజూరు చేయించి ఆలయానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని వారికి హామీ ఇచ్చారు.

# జిల్లా కేంద్రంలో భారీ ఈదురు గాలులు,వర్షం



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో అకాల వర్షం కురిసింది.అకాల వర్షానికి మార్కెట్ యార్డ్ లో ఉన్న మొక్క జొన్న దాన్యం తడిసి పోవడంతో రైతులు కన్నీరు పెట్టుకున్నారు.

## నేడు బీటీ రోడ్లకు శంకుస్థాపన

**-చేయనున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం రోజు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మూడు ప్రదేశాల్లో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 8:00 గంటలకు కొల్లూరు ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుకు సమీపంలో, 8:15 గంటలకు వెలిమలలో, అనంతరం 8:30 గంటలకు పాటి సమీపంలోని నారాయణ కాలేజ్ వద్ద ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టిసారించిందని, ప్రజలకు నాణ్యమైన రోడ్డు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గుర్నాథ్ రెడ్డి :

**కొడంగల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలి., హస్నాబాద్ %నా% కొడంగల్ సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ మరియు పెద్ద నందిగామ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది, కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ గురునాథ్ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి , సంఘ అధ్యక్షులు కటకం శివకుమార్ గుప్తా , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు %చీవీ% ప్రశాంత్ గుప్తా ప్రతినిధి మహ్మద్ యూసుఫ్ లా తో కలిసి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని యోగపరచుకోవాలని కోరారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు హితం పలికారు. కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ చిదిరి వినోద్ కుమార్ , తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ నాయక్ మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి కమిటీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, మిఠాయి రాజు, మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న గుడి చుట్టూ సిసి రోడ్డు నిర్మాణం



**చేవెళ్ల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎరవల్లి వార్డులో మల్లన్న గుడి చుట్టూ దేవుని ఎర్రవల్లి గ్రామానికి చెందిన సామ రంగారెడ్డి తన సొంత ఖర్చులతో సిసి రోడ్డును వేయించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ... గుడికి వచ్చే ప్రజల సౌకర్యార్థం సిసి రోడ్డు నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామ ప్రజలపై మల్లన్న స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు సామ మాణిక్య రెడ్డి, కరికే శ్రీనివాస్, బక్కయ్య, చంద్రయ్య, రాములు, శ్రీశైలం సుధాకర్ రెడ్డి రాజిరెడ్డి మల్లారెడ్డి రాంరెడ్డి మంగలి రాములు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

# 50 ఏళ్ల అపూర్వ కలయిక.. ప్రభుత్వ పాఠశాలపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

### అలనాటి ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు ..



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ ..20 .(ప్రజా జ్యోతి ) :** 50 సంవత్సరాల క్రితం బోయినపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బోయినపల్లి లోని %వీ=% బాంకెట్ హాల్ లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భముగా ఒకరిని ఒకరు కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరువేసుకొని ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యం లో వారికి విద్యను అందించిన ఉపాధ్యాయులైన ఆకుల శ్రీశైలం . ఆండాలు, ప్రమీళ, గౌసుద్దీన్ లకు పాదాభి వందనాలు చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఇదే ప్రభుత్వ పాటశాలలో చదువుకున్న ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ , కంటోంమ్నెట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ , తోపాటు బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి లు ముఖ్య తిధులుగా ఫల్గుణి కార్యక్రమాన్ని ప్రారంభించారు , ఈ నేపథ్యంలో ఈ ప్రాంతం అంత ఓ పండుగ వాతావరణం నెలకొన్నది ఈ క్రమమం లో ఒకప్పటి చిన్ననాటి స్నేహితులు దశాబ్దాల తరవాత కలుసు కున్నారు. తమ బాల్య జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమ అల్లరి పనులను నెమరువేసుకున్నారు. రాజకీయ వ్యాపార. ఉద్యోగస్థులుగా స్థిరపడ్డవారు నుండి షష్టిపూర్తి చేసుకున్నవారు తమ బాల్య స్నేహితులను కలుసుకోవడంలో ఆనందోత్సాహాలతో వారితో గంటలపాటు గడిపారు. ఒకరి నొకరు ఆత్మీయతతో కరచాలనం. ఆలింగనం చేసుకున్నారు. వారి వీవరాలు. కుటుంబసభ్యుల వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,బండి రామకృష్ణ. ఎస్. పాండు. రఘువీర్ సింగ్. సుధాకర్. కొండల్ యాదవ్. విక్రమ్. నరేంద్ర ఆచార్య. ఈశ్వర్. సురేష్. వెంకట్ రెడ్డి. మల్లికార్జున్. కృష్ణ రెడ్డి. మధు. ఎన్ .వెంకటేష్. బాలరాం యాదవ్. గణేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల సమస్యలపై స్పందించిన కార్పొరేటర్

### శాంతినగర్‌లో కాలని లో పర్యటించిన మెట్టు కుమార్ యాదవ్



**పటాన్‌చెరు/ప్రజాజ్యోతి (ఏప్రిల్ 20):** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీల లో సమస్యలను పరిగణలోకి తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆదేశించారు. ఆదివారం ఆయన శాంతినగర్ కాలనీతో పాటు సమీప ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు కార్పొరేటర్‌కి పలు సమస్యలను విన్నవించరు, నర్రా భిక్షపతి ఇంటి వద్ద రోడ్డు దెబ్బతినడంతో పాటు పైపు లైన్ అవసరముందని నివేదించగా, కార్పొరేటర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులను పిలిపించి, తక్షణమే చిప్పింగ్ పనులు ప్రారంభించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

### డ్రైనేజీ సమస్యలపై కార్యాచరణ

ఇక్రిశాట్ ప్రాంతంలోని భిక్షపతి ఇంటి వద్ద డ్రైనేజీ వ్యవస్థ చక్కగా లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపైకి పొంగిపోతుండటాన్ని చూసిన కార్పొరేటర్, తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. "ప్రజలు ఇబ్బందులు పడకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. మురుగు నీటి ప్రవాహానికి మార్గం కల్పించాలి" అని స్పష్టం చేశారు.ప్రజల సమస్యల పై కార్పొరేటర్ మర్యాదపూర్వకంగా సమస్యలు విని స్పందించడాన్ని స్థానికులు అభినందించారు. "ప్రతి ఒక్కరి ఇంటి వద్దకు వెళ్లి పరిస్థితిని స్వయంగా పరిశీలించడమే కాకుండా, తక్షణమే పనులు ప్రారంభించడమే ఎంతో అభినందనీయం" అని వారు అన్నారు పర్యటనలో భాగంగా పలు కాలనీ లో రోడ్లు గుంతలు, వీధి దీపాల లోపాలు, డ్రైనేజీ సమస్యలు, మురుగు ప్రవాహం, కరెంటు లైన్ తక్కువ వోల్టేజ్ వంటి అంశాలు ఆయన దృష్టికి వచ్చాయి అనంతరం ఆయన మాట్లాడుతూ... "ప్రతి వారంలో ఓ కాలనీలో పర్యటించి సమస్యలను స్వయంగా చూసి అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నాం మని ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యం గా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్ర బిక్షపతి.అఫ్జల్ అలీ. వాజిద్.గిరి.రవీందర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ప్రభు లింగం



**చేవెళ్ల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** ఏఐకేఎస్ జాతీయ మహాసభలు తమిళనాడులోని నాగ పట్నంలో ఘనంగా జరిగాయి. జాతీయ మహాసభల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న ప్రభు లింగం ని జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రభు లింగం మాట్లాడుతూ.. జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. రైతుల సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు.

## బురాన్ ప్రభాకర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ

**చేవెళ్ల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** దళిత అవార్డు గ్రహీత అంబేద్కర్ వాది బురాన్ ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా పలువురు ఆయనను శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, ఆంధ్రప్రభ రిపోర్టర్ గోపాల్, సూర్య రిపోర్టర్ సున్నపు ప్రవీణ్, జీ టీవీ శేఖర్, న్యాయవాదులు, బురాన్ సత్యా నందం గుట్టల చంద్రశేఖర్, చేగురి ప్రవీణ్ రెడ్డి, మధుకర్ రెడ్డి, శ్రీనివాస్,రాములు చేవెళ్ల కు చెందిన పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.





## యెన్కెపల్లి లో ఈస్టర్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో క్రైస్తవ సోదరీ సోదరీమణులు ప్రత్యేక ప్రార్థనలు

**మొయినాబాద్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో ఘనంగా ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రత్యేక ప్రార్థనలు ఆచరించారు, ఈ సందర్భంగా గ్రామ స్థానిక సంఘ కాపరి విమల్ డేవిడ్ మాట్లాడుతూ.. ఈస్టర్ లేదా ఏసుక్రీస్తు పునరుత్థానపు ఆరాధన అంటే దేవుడు లోకమును ఎంతో ప్రేమించును అందునుబట్టి ఏసుక్రీస్తు అను తన ఏకైక సొంత కుమారుని మన అందరిని రక్షకునిగా ఈ లోకంలోనికి పంపి మన పాపంలో నిమిత్తము ఆ కల్వరి సిలువలో ప్రాణము పెట్టేటందుకు పంపియున్నాడు. దేవుడు ఆదామని సృష్టించినప్పుడు ఆదాము చేసిన పాపమును బట్టి మరణము అనేది ఈ లోకం లోనికి వచ్చింది. మనుష్యుల్ని మరణము ఏలుచున్నది అయితే ఏసుక్రీస్తు ప్రభువు వారు మరణాన్ని తిరిగి లేచెను మరణాన్ని గెలిచి ఉన్నాడు. ఆయనను వెంబడించు వారందరికీ మరణములో నుండి జీవము కలుగచేయడమే ఈ పునరుత్థానపు ఆరాధన లేదా ఈస్టర్ ఆరాధన యొక్క ముఖ్య ఉద్దేశ్యము, ముఖ్యభావమై ఉన్నది. స్థానిక సంఘ కాపరి విమల్ డేవిడ్ సంఘ సభ్యులు న్యాలాటి చిట్టిబాబు, ప్రకాష్, సి హెచ్ జయరాజు, సిహెచ్ రవీందర్, సిహెచ్ జయకర్, యం సంజీవ, చేవెళ్ల జయ రత్నం, ప్రభు చరణ్, ప్రవీణ్, సిహెచ్ అనిల్, దప్పు రాజ్ కుమార్, సిహెచ్ విజేందర్, యం విజేందర్, యం రాజేష్, సిహెచ్ రాజేందర్, పి, బాబు, సురేష్, లడ్డు ప్రవీణ్, సాంసన్, రాము,హరి బాబూ , పద్మారావు, రాములు,జాన్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిక**

**చేవెళ్ల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య సమక్షంలో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మల్లారెడ్డి గూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్గారి మోహన్ రెడ్డి తన అనుచరులు 20 మందితో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో మాధవరెడ్డి, వెంకట్ రెడ్డి, రాములు, వెంకట్ స్వామి మల్రెడ్డి ప్రతాప్ రెడ్డి, గోపాల్, అంజిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, పడాల జనార్ధన్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



## శంకర్ పల్లి మున్సిపల్ అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీలో జంట పాముల సంచారం

**శంకర్ పల్లి : ఏప్రిల్ 20:( ప్రజా జ్యోతి ):** శంకర్ పల్లి మున్సిపల్ కేంద్రంలో గల అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీలో మూడు రోజులుగా, రెండు జంట పాములు ఒక పాడుబడ్డ ఇంటి బాత్రూంలో స్థావరం చేసుకొని ఉంటున్నాయి. ఈ యొక్క జంట పాములు మూడు రోజులుగా అక్కడే స్థావరం చేసుకొని ఉండగా చుట్టుపక్కల ఉన్నటువంటి ఇండ్లలో నివసించే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల ఉంటున్నటువంటి ఇంటి యజమానులు మాట్లాడుతూ వేసవి కాల సెలవులు ఉండటం వలన మా యొక్క పిల్లలు ఈ యొక్క ప్రాంతంలోనే ఆడుకుంటున్నారని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో భయంగా ఉందని వాళ్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యొక్క పాములు దాదాపుగా ఇంచు పావు లావు , ఏడు ఫీట్ల పొడవు, ఉన్నాయని వాళ్ళు తెలిపారు. అధికారులు స్పందించి తక్షణమే ఈ పాములను బెడద నివారించాలని వాళ్లు వేడుకున్నారు.



## దళిత రత్న అవార్డు అందుకున్న జోగు వెంకట్

**తన మాట-పాటల తో ప్రజా చైతన్యం**

**ప్రజా కవి-గాయకుడిగా పీడీత ప్రజల గొంతుకైన వెంకట్**

**దండోరా ఉద్యమంలో దండు కట్టి**

**తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా...**

**సామాజిక ఉద్యమకారున్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం**

**అవార్డు అందజేసిన ఎమ్మెల్యే కే. పి. వివేకానంద**

**హర్షం వ్యక్తం చేసిన దళిత నాయకులు-జర్నలిస్ట్ లు**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి) :** సామాజిక ఉద్యమాలలో సుధీర్ఘ కాలంగా క్రియాశీలకంగా పని చేస్తున్న ప్రజాకవి,గాయకుడు, దళిత ఉద్యమ నాయకుడు జోగు వెంకట్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి దళిత రత్న అవార్డు అందుకున్నాడు.భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే. పి. వివేకానంద చేతుల మీదుగా వెంకట్ దళిత రత్న అవార్డు అందుకున్నారు.మాదిగ జర్నలిస్ట్ ఫోరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ గా పనిచేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రాంతంలో దళిత ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు.ఉమ్మడి నల్గొండ జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన జోగు వెంకట్ ముప్పై ఏళ్లుగా ఏంఆర్పీఎస్ లో వివిధ దశల్లో పనిచేస్తున్నాడు.మాదిగ దండోరా ఆధ్వర్యంలో జరిగిన ప్రతీ పోరాటం లో ఎన్ని ఆటు పోట్లు ఎదురైనా నమ్ముకున్న సామాజిక న్యాయ సిద్ధాంతం కోసం పని చేసాడు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర సాధనకై జరిగిన ఉద్యమంలో కవి-గాయకుడిగా ప్రజలను చైతన్యం చేసాడు.ఉద్యమాల గడ్డ జగద్గిరిగుట్ట కేంద్రంగా దళిత బహుజన సామాజిక ఉద్యమాల్లో తన మాట,పాట ద్వారా దళిత ప్రజానీకాన్ని ప్రజా ఉద్యమాల్లో భాగస్వామ్యం అయ్యేలా కృషిచేసాడు.ఎక్కడ దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలపై దాడులు జరిగినా, అవమానం ఎదుర్కొన్నా ప్రశ్నిస్తూ దళిత యువతను చేత్తన్యం చేస్తున్న జోగు వెంకట్ ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి దళిత రత్న అవార్డు ఇవ్వడం పట్ల పలువురు సామాజిక ఉద్యమకారులు,ఆయన ఉద్యమ సహచరులు, జర్నలిస్ట్ లు హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్బంగా జోగు వెంకట్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడం తాను ఇన్నాళ్లు చేసిన సామాజిక ఉద్యమాలకు, సమాజ సేవకు గుర్తింపు అని మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ స్ఫూర్తిగా మున్ముందు పీడీత వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తానని పేర్కొన్నాడు.ఎమ్మెల్యే వివేకానంద కు ఈ సందర్బంగా ఆయన కృతజ్ఞతలు తెలిపాడు.

## 27న ఛలో వరంగల్ బహిరంగ సభ విజయవంతం చేయాలి

**మొయినాబాద్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి ) :** ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మొయినాబాద్ మండలం నాగిరెడ్డి గూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాజీ వార్డు సభ్యులు రమేష్ పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని దుయ్యబట్టారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ హయాంలో పదేళ్ల అభివృద్ధి వెనక్కి వెళ్లిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా విసుగు వెందుతున్నారని ఆరోపించారు. ప్రజాపాలన అంటూ ప్రజా ధనాన్ని దోచుకుతింటున్నారని పేర్కొన్నారు. కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో బ్రహ్మాండంగా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. కనీసం ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పాయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం కోసం ఈ నెల 27న ఛలో వరంగల్ సభకు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. రజతోత్సవ సభకు మాజీ సీఎం కేసిఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. కావున బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన రమేష్ పిలుపునిచ్చారు.